ప్రజాశక్తి

మంగళవారం 11 జూన్ 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

స్టూడెంట్ కిట్లు సిద్ధం

- 85 శాతం మేర జిల్లాకు చేరిక
- 5,46,733 పాఠ్య పుస్తకాల పంపిణీలో బిజీబిజీగా విద్యాశాఖ



స్టూడెంట్ కిట్లును పరిశీలిస్తున్న విశాఖ డిఇఒ చంద్రకళ, సర్వశిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ నెల 13న బడి గంట మోగనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్నింటినీ అందజేసేందుకు జిల్లా విద్యాశాఖ సమాయత్తమవుతోంది. ఈ క్రమంలోనే విశాఖ జిల్లాలోని 605 స్కూళ్లకు సంబంధించి 5,46,733 పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లూ చేసింది. ఆ స్కూళ్ల నుంచి 6.45 లక్షల పాఠ్య పుస్తకాలు ఇండెంట్ ఉండగా 85 శాతం ఇప్పటికే జిల్లాకు వచ్చేశాయి. పాఠశాలలకు వాటి పంపిణీ జరిగినట్లు జిల్లా సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ) అధికారులు స్పష్టం చేశారు. జగనన్న విద్యా కానుక (జెవికె) పేర స్కూళ్లలో పాఠ్య పుస్తకాలు, బ్యాగులు గడచిన ఐదేళ్లలో పంపిణీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో విద్యా కానుక కిట్లకు బదులుగా 'స్టూడెంట్ కిట్'లుగా పేరు మార్చి స్కూలు బ్యాగులపై గతంలో ఉండే జగన్ మోహన్‌రెడ్డి ఫొటో కూడా తీసివేశారు. ఈ కిట్లలో ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఉంచి స్కూళ్ల వారీగా కేటాయించి పంపిణీ చేశారు. ఈ నెల 11లోగా ఈ స్కూళ్లన్నింటికీ బెల్టులు, షూలు కూడా పంపిణీ జరుగనుంది. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలాల్లో స్టూడెంట్ కిట్లును సమగ్ర శిక్ష సిబ్బందితో మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో ఇప్పటికే చేరవేసే కార్యక్రమం విద్యాశాఖ చేపట్టింది.

పాఠశాలల్లో విద్యార్థులు ఇలా..

విశాఖ జిల్లాలోని అనందపురం, భీమునిపట్నం, చినగదిలి, గోపాలపట్నం, మహారాణిపేట, ములగాడ, పద్మనాభం, పెదగంట్యాడ, పెందుర్తి, సీతమ్మధార మండల విద్యాశాఖాధికారుల పరిధిలో బాలురు 36,587 మంది, బాలికలు 40,980 మంది మొత్తంగా విద్యార్థినీ విద్యార్థులు 77,567 మంది చదువుతున్నారు. చినగదిలి మండలంలోనే మిగతా 2లో..



మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు

చెత్తపై యూజర్ ఛార్జీలు రద్దు చేయాలి

సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చెత్తపై యూజర్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం ఉదయం సిపిఎం ఫ్లోర్ లీడర్, జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని కలిసి ఎపి మున్సిపల్ కార్పొరేషన్ చట్టం - 1955, సెక్షన్ 88 కింద రాత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. త్వరలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చెత్తపై యూజర్ ఛార్జీలు రద్దు చేస్తూ తీర్మానం చేయాలని కోరారు. చెత్తపై యూజర్ ఛార్జీలు ప్రజలకు తీవ్ర భారంగా మారాయని, ఆస్తి విలువ ఆధారంగా ఆస్తి పన్నును మార్చి ప్రజలపై భారీగా పన్ను భారం మోపారని తెలిపారు. ప్రతి ఏడాదీ 15 శాతం ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా ఆస్తి పన్ను పెరిగే పద్ధతిని అమలులోకి తెచ్చారని పేర్కొన్నారు. మురుగునీటి పన్ను నెలకు రూ.40 విధించారని, త్వరలో నీటి కుళాయిలకు మీటర్లు పెట్టి నీటి ఛార్జీలను 4 రెట్లు పెంచబోతున్నారని తెలిపారు. ఇప్పటికే విశాఖ ఉత్తరం, పశ్చిమం, తూర్పు నియోజకవర్గాల పరిధిలో నీటి కుళాయిలకు మీటర్లు బిగించారని, ఆ పన్ను భారాలన్నింటినీ ఉపసంహరించాలని కోరారు. క్లీన్ ఎపి (క్లాప్) పేరిట గత ప్రభుత్వం మిగతా 2లో..

పలు రైళ్లు దారి మళ్లింపు

వార్త 2లో..

ఉక్కు కార్మికులకు వేతనాలు చెల్లించాలని వినతి

వార్త 4లో..

జెఇఇలో ర్యాంక్ రాలేదని విద్యార్థి ఆత్మహత్య

వార్త 3లో..



పవన్‌కు నూకాంబిక చిత్రపటాన్ని బహూకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

నూకాంబిక సన్నిధిలో పవన్

ప్రజాశక్తి - అనకాపల్లి : తాను పిఠాపురంలో గెలిచి ప్రమాణ స్వీకారం చేసే ముందు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి మొక్కులు తీర్చుకుంటానని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జనసేన అధినేత పవన్ ఆ మేరకు సోమవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు అనకాపల్లి మాజీ శాసనసభ్యులు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవింద మిగతా 2లో..

స్నేహితుల మధ్య వివాదంలో.. యువకుడు హత్య

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మద్యం మత్తులో స్నేహితుల మధ్య తలెత్తిన చిన్నపాటి వివాదం వారిలో ఒక యువకుని హత్యకు దారితీసింది. ఈ సంఘటన సోమవారం తెల్లవారుజామున కంచరపాలెం ఐటిఐ జంక్షన్ సమీపంలో చోటుచేసుకుంది. కంచరపాలెం పోలీసుల కథనం ప్రకారం.. ఐటిఐ జంక్షన్ వద్ద స్నేహితుని పుట్టినరోజును పురస్కరించుకొని మద్యం సేవించిన ఉదయ్ (25), గజపతినగరానికి చెందిన వాకాడ హేమంత్ కుమార్ అలియాస్ గద్దల సాయి మధ్య చిన్నపాటి వివాదం తలెత్తింది. ఆ సమయంలో అక్కడే ఉన్న మరో స్నేహితుడు ఊర్వశి జంక్షన్‌కు చెందిన సత్య సాయి కిరణ్ అలియాస్ బాబు సాయి జోక్యం చేసుకున్నాడు. ఉదయ్‌ని చంపి వేయాలని చెప్పడమే కాకుండా తన వద్ద ఉన్న కత్తి తీసి హేమంత్‌కు అందించాడు. హేమంత్ ఆ కత్తితో ఉదయ్ మెడ భాగంలో దాడి చేసి పొడవడంతో తీవ్రంగా రక్తంకారి అక్కడికక్కడే పడిపోయాడు. అక్కడ మిగతా 2లో..



ఎపిఎల్ లోగోను ఆవిష్కరిస్తున్న క్రికెటర్లు నితీష్ కుమార్‌రెడ్డి, కెఎస్.భరత్, రికి బుయ్ తదితరులు

ఎపిఎల్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్) మూడో ఎడిషన్‌కు సంబంధించిన 'మన ఆంధ్ర - మన ఎపిఎల్' లోగోను విశాఖపట్నానికి చెందిన ఐపిఎల్ క్రీడాకారులు నితీష్ కుమార్ రెడ్డి (సన్‌రైజర్స్ హైదరాబాద్), కెఎస్.భరత్ (కొలకతా నైట్‌రైడర్స్, రికి బుయ్ (ఢిల్లీ కేపిటల్స్) సోమవారం నగరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

చెత్తపై యూజర్ ఛార్జీలు రద్దు చేయాలి

600కు పైగా క్లాప్ వాహనాలకు 5 సంవత్సరాల ప్రాతిపదికన నెలకు రూ.65 వేలు జివిఎంసి చెల్లించేలా నిర్ణయం చేసి, బలవంతంగా అమలు జరిపిందని తెలిపారు. ఆ వాహనం విలువ రూ.6 లక్షలే అయినప్పటికీ గడిచిన రెండున్నరేళ్లలో ఒక్కొక్క వాహనానికీ రూ.25 లక్షలు చొప్పున సుమారు రూ.150 కోట్లును జివిఎంసి కాంట్రాక్టర్‌కు చెల్లించిందని, ఇది పూర్తిగా నిలువుదోపిడీ అని తెలిపారు. ఈ క్లాప్ ఒప్పందాన్ని వెంటనే రద్దుచేసి, వాహనాలన్నింటినీ జివిఎంసి స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చెత్తపై యూజర్ ఛార్జీల రద్దు కోసం కౌన్సిల్‌లో సిపిఎం ప్రవేశపెడుతున్న తీర్మానానికి టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి మద్దతు తెలపాలని కోరారు. అలాగే నగర ప్రజలెవరూ చెత్తపై యూజర్ ఛార్జీలు చెల్లించొద్దని విజ్ఞప్తి చేశారు.

నూకాంబిక సన్నిధిలో పవన్

సత్యనారాయణ, కూటమి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పవన్ అనకాపల్లి వస్తున్నారన్న విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచారు. తనను చూసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ రావద్దని ఆయన చెప్పినట్టు భోగట్టా. అయితే పవన్ రాక విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ, టిడిపి బిసి సాధికారత సమితి కన్వీనర్ మళ్ల సురేంద్ర, జనసేన నాయకులు మళ్ల శ్రీను తదితరులు హుటాహుటిన ఆలయానికి చేరుకుని పవన్‌ను కలిశారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న అనంతరం ఆయనకు దుశ్శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో ఆళ్ల రామచంద్రరావు, గళ్ల కొండలరావు, బొడ్డేడ జోగినాయుడు, పోలవరపు త్రినాథ్, గొంతిన శ్రీనివాసరావు, వేగి గోపి, భానుచందర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పవన్ నూకాంబిక అమ్మవారి ఆలయానికి వచ్చారని తెలుసుకున్న ఆయన అభిమానులు, పార్టీ నాయకులు ఆలయానికి చేరుకోగా అప్పటికే ఆయన విశాఖకు వెళ్లిపోవడంతో వారంతా నిరుత్సాహపడ్డారు.

స్టూడెంట్ కిట్లు సిద్ధం

అత్యధికంగా విద్యార్థులు 13,148 మంది 65 స్కూళ్లలో ఉన్నారు. పైన తెలిపిన ప్రాంతాల్లో అత్యధికంగా స్కూళ్లు ఉన్న ఏరియా భీమిలి. ఇక్కడ 100 స్కూళ్లు ఉన్నాయి. ఆయా చోట్ల విద్యార్థులందరికీ సక్రమంగా కిట్లు అందేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

యువకుడు హత్య

నుంచి వారు పరారయ్యారు. విషయం తెలిసిన వెంటనే ఉదయ్ స్నేహితులు అభిషేక్, హరీష్, కిరణ్ అక్కడకు చేరుకొని రక్తపు మడుగులో ఉన్న ఉదయ్‌ను కెజిహెచ్‌కు తరలించారు. అయితే అప్పటికే ఉదయ్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని తండ్రి శ్రీరామమూర్తి ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనలో ప్రధాన నిందితుడు హేమంత్ కుమార్, అతనికి సహకరించిన సాయి కిరణ్‌లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఎపిఎల్ లోగో ఆవిష్కరణ

కార్యదర్శి ఎస్ఆర్.గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌ను 120 మంది క్రీడాకారులతో ఆరు జట్లు, 19 మ్యాచ్‌లుగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మ్యాచ్‌లను జూన్ 30వ తేదీ నుంచి జులై 13వ తేదీ వరకు విశాఖపట్నం, కడప నగరాల్లో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఆంధ్రా క్రీడాకారులు తమ క్రికెట్ నైపుణ్యతను అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ఎపిఎల్ చక్కని వేదికని తెలిపారు. బెజవాడ టైగర్స్, ఉత్తరాంధ్ర లయన్స్, గోదావరి టైటాన్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్, కోస్టల్ రైడర్స్ జట్టు ఎపిఎల్‌లో తలపడతాయన్నారు. రూ.12 కోట్ల వ్యయంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్టార్ స్పోర్ట్స్, తెలుగు స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్, ఫ్యాన్ కోడ్‌లో ఈ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేస్తామని తెలిపారు. మీడియా సమావేశంలో ఎపిఎల్ పాలక మండలి సభ్యులు మాంకో ఫెర్రర్, కోశాధికారి ఎవి.చలం, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు జితేంద్రనాథ్ శర్మ, ఎసిఎవి సభ్యులు మురళీమోహన్, డి.ఆస్కార్ వినోద్, ఎసిఎ పిఆర్ఓ రాజ్ గోపాల్ పాల్గొన్నారు.

పలు రైళ్లు దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో ముస్తాబాద్ - గన్నవరం సెక్షన్‌లో ట్రాఫిక్ నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లను దారి మళ్లించారు. అవి సాధారణ మార్గం విజయవాడ - ఏలూరు - నిడదవోలు కాకుండా విజయవాడ - గుడివాడ - భీమవరం టౌన్ - నిడదవోలు మీదుగా మళ్లించిన మార్గంలో నడుస్తాయి. ఈ క్రమంలో 22643 ఎర్నాకులం - పాట్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ జూన్ 10, 11, 17, 18, 24, 25 తేదీల్లోనూ, 12509 ఎస్ఎంవి బెంగళూరు - గౌహతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ జూన్ 14, 21, 28 తేదీల్లోనూ, 11019 సిఎస్‌టి ముంబయి - భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ జూన్ 11, 14, 15, 17, 18, 21, 22, 24, 25, 28, 29 తేదీల్లోనూ, 12774 సికింద్రాబాద్ - షాలిమార్ ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ జూన్ 11, 18, 25 తేదీల్లోనూ, 12806 లింగంపల్లి - విశాఖపట్నం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ జూన్ 11, 12, 15, 16, 18, 19, 22, 23, 25, 29 26 తేదీల్లోనూ మళ్లించిన మార్గంలో నడుస్తాయి

చక్రధర్‌పూర్ డివిజన్‌లో రైళ్ల నియంత్రణ

సౌత్ ఈస్టర్న్ రైల్వేలోని చక్రధర్‌పూర్ డివిజన్‌లో భద్రతా సంబంధిత అభివృద్ధి పనుల దృష్ట్యా పలు రైళ్లు రద్దయ్యాయి. ఈ క్రమంలో 18107 రూర్కెలా - జగదల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, 18108 జగదల్‌పూర్ - రూర్కెలా ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, 18117 రూర్కెలా - గుణుపూర్ రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్, 18118 గుణుపూర్ - రూర్కెలా రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్‌లను జూన్ 12న రద్దు చేశారు. రైళ్ల రీషెడ్యూల్‌కు సంబంధించి 18311 విశాఖపట్నం - బెనారస్ ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 12న షెడ్యూల్ సమయం ఉదయం 04.20 గంటలకు బదులు 2 గంటలా 45 నిమిషాలు ఆలస్యంగా 07.05 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరే విధంగా రీషెడ్యూల్ చేశారు.

ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని రైల్వే శాఖ సీనియర్ డిసిఎం కె.సందీప్ అభ్యర్థించారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో శ్రీవిశ్వ విజయభేరి



ర్యాంకులు సాధించిన వారితో శ్రీవిశ్వ కాలేజీ యాజమాన్యం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆదివారం విడుదలైన జెఇఇ అడ్వాన్స్‌డ్ -2024 ఫలితాలలో శ్రీవిశ్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. వివిధ కేటగిరీలలో 557, 627, 902, 950, 956, 1105, 1155, 1305, 1372, 1459, 1707, 2358, 2387, 2620, 2685, 2800, 2818, 2930, 3049, 3279, 3426, 3686, 3810, 3912, 4027, 4039, 4198, 4221, 4747, 4762 ర్యాంకులను సాధించారు. శ్రీవిశ్వ విద్యార్థులు పి.ఆదిత్య 557, బి.షణ్ముఖ చరణ్ 627, పి.ప్రకాష్ 902, ఎం.యశస్వి 950, జె.శ్రవ్య 956 ర్యాంకులు సాధించారు. జాతీయ స్థాయిలో 1000లోపు 5 ర్యాంకులు, 2000లోపు 11 ర్యాంకులు, 5000లోపు 32 ర్యాంకులు, 10000లోపు 49 ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా శ్రీవిశ్వ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.ధర్మరాజు, డైరెక్టర్ పి.సూర్యనారాయణ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

నేడు గంగమ్మ తల్లి పండగ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రతి ఏటా స్థానిక ఫిషింగ్ హార్బర్‌లో గంగమ్మ తల్లి ఉత్సవం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా మంగళవారం గంగమ్మ తల్లి పండగను ఘనంగా నిర్వహించనున్నట్టు ఎపి మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుపల్లి జానకిరామ్ మీడియాకు తెలిపారు. మత్స్యకారులకు వేట విరామ సమయం ముగిసి తిరిగి చేపల వేట ప్రారంభించే ముందు గంగమ్మకు పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం 4 గంటల నుంచి గంగమ్మ తల్లికి పూజలు జరుగుతాయన్నారు. అనంతరం భక్తులకు దర్శనం చేసుకోవటానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ నెల 15 ఉదయం నుంచి సముద్రంలో ఫిషింగ్ బోట్లు వేటకు వెళ్తాయన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి కొండా రాజీవ్ గాంధీ రాజీనామా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి కొండా రాజీవ్ గాంధీ రాజీనామా చేశారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శికి మంగళవారం తన రాజీనామా లేఖను పంపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఈ ఏడాది జనవరి 12న తాను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిలో నియమితులయ్యానని, నాటి నుంచి నేటి వరకు ఎటువంటి అక్రమాలకూ, అవినీతికీ పాల్పడకుండా నిజాయితీగా తన పదవిని నిర్వహించానని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి శక్తి మేరకు తాను కృషి చేశానని లేఖలో ఆయన పేర్కొన్నారు.

గవర కార్పొరేషన్ డైరెక్టర్ జోషిల రాజీనామా

ఎంవిపి.కాలనీ : జివిఎంసి 17వ వార్డు, కొత్త వెంకోజీపాలెంనకు చెందిన పీలా జోషిల రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. తాను వైసిపిలోనే కొనసాగుతానని ఆమె స్పష్టం చేశారు పార్టీ కార్యకలాపాల్లో యధావిధిగా పాల్గొంటానని తెలిపారు.

దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఉదయం జనసేన పార్టీ శివాజీపాలెం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు సేవ చేసే నాయకుడు కావాలి తప్ప హిట్లర్‌లా పాలించేవాడు కాదని తాజా ఎన్నికలు నిరూపించాయన్నారు. పవన్ మార్గనిర్దేశకంలో నడుస్తానన్నారు. విశాఖ మాజీ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, ఎయు విసి ప్రసాద్‌రెడ్డి తనపై దాడులకు యత్నించారన్నారు.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1531/2023

Between:
State Bank of India,
Municipal Complex Branch,
Rep. by its Chief Manager ...Plaintiff
And:
Ms. Vaddadi Sailaja ... Defendant

SUMMONS

To, **The Defendant:**
Ms. Vaddadi Sailaja,
D/o. Vaddadi Gurumurthy,
KodipandalaVeedhi,
Near Mariamma Temple,
Visakhapatnam-530002.

Please take notice that the plaintiff filed the above suit i.e. O.S.1531/2023 for recovery of Pension Loan amount borrowed by Late V. Gurumurthy and you stood as guarantor for the said loan amount borrowed by late V. Gurumurty. So the plaintiff filed the above suit against you for recovery of outstanding loan amount due by late V. Gurumurthy. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-06-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
BEVARA (K) DEEPTHI SREE,
Advocate, #48-5-52,
Sri Nagar, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.180/2023

Between:
State Bank of India,
SARW, RACPC-1, A.O: Balaji Nagar,
Siripuram Jn., Visakhapatnam,
Rep. by its Manager (Recovery) ...Plaintiff
And:
Sri Kodidasu Srinivasa Rao ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Sri Kodidasu Srinivasa Rao,
S/o. Someswara Rao,
R/at D.No.50-1-65/3,
Alluri Seetaramaraju Nagar,
Near Kalyana Mandapam,
Seethammadhara, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of Car loan amount and with subsequent interest and costs, other reliefs and the matter stands posted to **24-06-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-06-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
BEVARA (K) DEEPTHI SREE,
Advocate, #48-5-52,
Sri Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P. 64/2022 in O.S. 150/2022

Between:
Smt. Palla Appayyamma . . . Decree Holder
And:
Smt. Buddala Varalakshmi . . . Judgement Debtors

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ+ వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై తెలిపిన జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని **తేది: 26-6-2024న** వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తేది: 26.6.2024 న ఉదయం గం. 10-30 నిIIలకు నుండి సాII గం.5.00** మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వారు పై తేదీన పై తెలిపిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులుకు లోబడి పాడుకొన వచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

All that part and parcel of the Zeroithy Land measuring an extent of Ac. 0-49 cents or 0.196 hectors, covered by S.No. 17/4, situated at Venkatapuram Village, Padmanabham Mandal, Visakha patnam District and bounded as follows:
North: Zeroithy Land belongs to Barla Peda Suridu
South: Zeroithy Land belongs to Barla Gangulu
East : Allu Polipalli Tadipendi
West: Zeroithy Land belongs to Karri Suridu & Others

T.JEEVAN
BUDDHA (S) HEMLATHA
Advocates,
Cell : 7032644015

IN THE COURT OF THE MACT-CUM HON'BLE XVI ADDL. DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI AT :: MALKAJGIRI
MVOP. No. 58 OF 2018

Between:
1.Routhu Parwathi & Others ...PETITIONER
AND
Ganta Srinu & others ... RESPONDENTS

1.Ganta Srinu S/o Late. Chinna Apparao, Aged about: Major, Occupation: Driver. H.No. 2-30, Teresa Colony, Pedda bodepalli Village Narsipatnam Mandal, Vishakapatnam, A. P. Pin code: 531 116.
2. Ganta Ramulamma, W/o. Late Chinna Apparao, Aged about: Major, Occupation: Business (Owner), H.No. 2-30, Teresa Colony, Pedda bodepalli Village Narsipatnam Mandal, Vishakapatnam, A. P. - 531 116. ... RESPONDENTS

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1&2) for compensation for Rs.10,00,000/- and the same is posted for your appearance on 06-08-2024. You are advised to appear on 06-08-2024 at 10.30 A.M. before the said court either in person or through an Advocate filing which, the case will be decided Ex-party.

(BY THE ORDER OF THE COURT)

J. THIRUPATHI REDDY
Advocate
H.NO 1-9-260,
Opp. Govt. Primary School,
Kushaiguda Bus stop,
Hyderabad - 62. Cell 9866 53 8586

ఎంపీ, ఎమ్మెల్యేలకు అభినందనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించిన టిడిపి ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యాన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సోమవారం అభినందనలు తెలిపారు. అంతకు ముందు 12వ వార్డు సాలిపేటలో ఉన్న అభయ గణపతి ఆలయంలో ఎంపీ, ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన సందర్భంగా మొక్కులు చెల్లించారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యేగా గెలుపొందిన నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, ముడుమూరు గోవిందు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, నమ్మి గణేష్, ముగడ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్‌విివిఎస్.మూర్తికి శ్రీభరత్ నివాళి

మధురవాడ : విశాఖ ఎంపీ ఎమ్.శ్రీభరత్ సోమవారం నగరానికి చేరుకున్న వెంటనే గీతం విద్యాసంస్థల సమీపంలోని తన తాత ఎమ్‌వివిఎస్.మూర్తి స్మృతివనానికి చేరుకుని నివాళు లర్పించారు. తాత వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 5లక్షలకు పైగా భారీ మెజారిటీతో శ్రీభరత్ విశాఖ పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందారు. కొద్దిరోజులలో ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలకు హాజరు కానున్న శ్రీభరత్ తాత సమాదివద్ద నివాళు లర్పించిన అనంతరం ఎమ్‌విపి.కాలనీలోని కార్యాలయంలో పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులను, అభిమానులను కలిసి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలిపేలా పనిచేస్తానని తెలిపారు.



ఎమ్‌వివిఎస్.మూర్తి స్మృతివనం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీభరత్

నేరాలు ఘోరాలు

జెఇఇలో ర్యాంక్ రాలేదని విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంవిపి.కాలనీ సెక్టార్ - 1లో నివాసం ఉంటున్న అడ్డూరి సుజిత్ కుమార్ (17) జెఇఇ పరీక్షా ఫలితాల్లో మంచి ర్యాంకు రాలేదన్న మనస్తాపంతో సోమవారం ఇంటి టెర్రాస్ మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. అడ్డూరి శ్రీనివాసరావు కుమారుడు సుజిత్ కుమార్ ఫిట్టీ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసి, ఐఐఎస్‌టి త్రివేండ్రంలో చదవాలనే కోరికతో ఈ సంవత్సరం జెఇఇ పరీక్ష రాశారు. మంచి ర్యాంకు రాకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఎంవిపి స్టేషన్‌లో కేసు నమోదైంది.

ఆనందపురంలో జనసేన విజయోత్సవం

ప్రజాశక్తి -ఆనందపురం : సార్వత్రిక ఎన్నికలలో జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుపొందిన సందర్భంగా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండల పార్టీ కార్యాలయంలో విజయోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ సందీప్ పంచకర్ల హాజరై మాట్లాడారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా కూటమిలో భాగంగా భీమిలి ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా శ్రీభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకున్నందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు కీలకపాత్ర పోషించారని, భవిష్యత్తులో అందరికీ తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మజ్జి శ్రీను, శాఖరి శ్రీనివాస్, బివి.కృష్ణయ్య, తమ్మిన అప్పలరాజు, కోరుకొండ మూర్తి, తాడివాడ శివకృష్ణ, బాలు, డాక్టర్ పి.సన్యాసిరావు, గోవింద్, కృష్ణ, ఉప్పాడ యశోద, బంగారునాయుడు, ఆల్తిరాజు, కుప్ప రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న పంచకర్ల సందీప్

విద్యార్థిని రిషితశ్రీకి అభినందనలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఇటీవల టెన్త్ పరీక్షల్లో 595 మార్కులతో ఉత్తీర్ణత పొందిన భీమిలికి చెందిన విద్యార్థిని రిషితశ్రీకి ఉన్నత చదువుల నిమిత్తం స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్ 1972 - 78 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.31 వేలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. సోమవారం భీమిలిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిషితశ్రీ తల్లిదండ్రులు, 1972-78 బ్యాచ్‌కు చెందిన ఎ.సన్యాసిరాజు, ఎల్.గణపతిరావు, భాస్కరరావు, నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్వర్గ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన 30 మంది షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు సోమవారం ఉచితంగా ట్రాగ్ సూట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కె.శ్రీరామచంద్రమూర్తి చేతుల మీదుగా అందించారు. చిట్టివలసలోని కెబి.దీనబంధు షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడా మైదానం నిర్వాహకులు, న్యాయవాది కెఎస్ఎం.సుధాకర్, క్రీడాకారులు దత్తి ఈశ్వరరావు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వెంపాడ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఫౌండేషన్ చైర్మన్‌కు అభినందనలు తెలిపారు

ఫుట్‌బాల్ విజేతలకు ట్రోఫీలు

ప్రజాశక్తి- తగరపువలస : ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు తెలుగు యువత ఒకటో వార్డు అధ్యక్షులు గరే సదానంద సోమవారం ట్రోఫీలు అందజేశారు. చిట్టివలస జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో నాలుగు జట్లు పాల్గొన్నాయి. వేణు లెవెన్స్ జట్టు మొదటి స్థానంలో, చంద్ర లెవెన్స్ జట్టు రెండో స్థానంలో నిలిచినట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, ఎర్నింటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న సదానంద

గర్భిణులకు ప్రత్యేక తనిఖీలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు పిఎంఎస్ఎంఎవై కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ఎం.గంగునాయుడు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 42 మంది గర్భిణులు అవసరమైన సేవలు పొందారు. అందరికీ అవసరమైన ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ ఎం.గంగునాయుడు, షహనాజ్ సాధియా మాట్లాడుతూ, గర్భిణులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి ప్రసవాలు అయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతినెలా ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి ల వద్ద తనిఖీలు చేయించుకున్న గర్భిణులు ఆరవ నెలనుంచి ప్రసవం అయ్యేవరకు ప్రతి నెలా వైద్యాధికారి వద్ద తనిఖీ నిర్వహించుకోవాలని చెప్పారు. దీని వల్ల సుఖ ప్రసవాలు జరుగుతాయని తెలిపారు. హైరిస్క్ గర్భిణులను కెజిహెచ్ లాంటి పెద్ద ఆసుపత్రులను పంపడానికి వైద్య అధికారి పరీక్షలు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రతి నెలా 9, 10 తేదీల్లో పిఎంఎస్ఎంఎవై కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు తనిఖీలు పిహెచ్‌సిలో జరుగుతాయని, గర్భిణులు ఈ సేవలు ఉపయోగించుకునేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యాధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్, పార్వతమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ జయకుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రమేష్‌కు అభినందనలు

ప్రజాశక్తి -తగరపువలస : టిడిపి విజయం సాధించిన నేపథ్యంలో స్థానిక పార్టీ నాయకులు కొప్పల రమేష్‌ను పలువురు టైలర్లు, టైలర్ల సంఘం ప్రతినిధులు సోమవారం అతని నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. రమేష్‌కు అభినందనలు తెలిపిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, శ్రీఎల్లమాంబ టైలర్ల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు పెంటపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, ఉపాధ్యక్షులు నూలు గోవిందరావు, కోశాధికారి కానూరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బల్ల శ్రీనివాసరావు, సభ్యులు జోగ వెంకటరావు తదితరులు ఉన్నారు.



రమేష్‌ను అభినందిస్తున్న టైలర్ల సంఘం ప్రతినిధులు

రామోజీరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

సీతమ్మధార : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకు విశాఖ జర్నలిస్టులు ఘన నివాళులర్పించారు. ఎస్వీవీ చానల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సత్యనారాయణ రాజు, విజన్ దినపత్రిక బ్యూరో రవికాంత్ ఆధ్వర్యాన విశాఖ పౌర గ్రంథాలయంలో సోమవారం రామోజీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లీడర్ దినపత్రిక సంపాదకులు వివి.రమణమూర్తి మాట్లాడుతూ తెలుగు జర్నలిజం గురించి మాట్లాడాలంటే రామోజీ గురించి చెప్పుకోవాలన్నారు. ఈనాడు సామాన్యుల గుండె చప్పుడుగా మారిందంటే అది రామోజీ కృషే కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజన్ ఎడిటర్ శివశంకర్, విశాఖ సమాచారం ఎడిటర్ వీరభద్రరావు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అసిస్టెంట్ ఎడిటర్ జనార్దనరావు, ఆంధ్రప్రభ బ్యూరో గంట్ల శ్రీనుబాబు, డిడి ఆనంద్, స్థానిక పత్రికల సంఘం అధ్యక్షులు పులిగడ్డ సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు హరనాథ్, ఎపిడబ్ల్యుజెఎఫ్ ప్రెసిడెంట్ నారాయణ, వివిధ పత్రికలు, ఛానెళ్ల పాత్రికేయులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ఈనాడు సంస్థల అధినేత సిహెచ్.రామోజీరావుకు స్థానిక అయ్యన్న విద్యా సంస్థల ప్రాంగణంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టరు ఖాశీం, విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాసీం మాట్లాడుతూ రామోజీరావు సామాజిక సేవల స్ఫూర్తితో అయ్యన్న విద్యాసంస్థలు భాగస్వామ్యులు కావడం తమకు గర్వంగా ఉందన్నారు. ఈటీవీ-ఈనాడు ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, ఓటర్లకు అవగాహన, పర్యావరణ పరిరక్షణ, ఇంకుడు గోతులు నిర్మాణం, సుజలం-సుఫలం వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు అయ్యన్న విద్యాసంస్థలలో నిర్వహించామని గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో ఈనాడు నిర్వహించిన క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలలో అయ్యన్న కాలేజీ విద్యార్థులు ప్రతి ఏడాది పాల్గొని విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. రామోజీరావు మార్గదర్శకంలో చేపట్టిన సామాజిక చైతన్య కార్యక్రమాలు అనేక మంది విద్యార్థులకు దోహద పడ్డాయన్నారు. అందరం ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న జూనియర్, కాలేజీ డిగ్రీ కాలేజీల ఉపాధ్యాయులు, అధ్యాపకులు నూర్జహాన్, సుమతి, రమణ, అప్పారావు, చెల్లారావు, దేముడు, శివ, సరోజ, సత్యవతి, జ్యోతి, కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమణమూర్తి అధ్వర్యంలో ఎయు జర్నలిజం విభాగంలో రామోజీరావు చిత్రపటం వద్ద ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎయు పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, ఎయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహరావు, ఆచార్య డివిఆర్.మూర్తి, జర్నలిజం విభాగాధిపతి ఆచార్య వినయ్ కుమార్, స్టూడెంట్ యునైటెడ్ నెట్‌వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్.బసవ తదితరులు పాల్గొన్నారు.



అయ్యన్న విద్యా సంస్థల ప్రాంగణంలో నివాళులర్పిస్తున్న ఖాశీం తదితరులు

మంత్రి రేసులో పల్లా?



ప్రజాశక్తి -గాజువాక : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టనుండటంతో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మంత్రి పదవి వస్తుందంటూ స్థానికంగా జోరుగా ప్రచారం సాగుతోంది. 2019లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలైన తర్వాత విశాఖ నగరంలో పార్టీ పగ్గాలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోతే పల్లా శ్రీనివాసరావు ఆ బాధ్యతలు చేపట్టి ఐదేళ్లు పార్టీని నడిపించారు. వైసిపిలో చేరాలని ఆ పార్టీ అధిష్టానం చాలా గట్టి ప్రయత్నాలు చేసినా సరే పల్లా టిడిపిలోనే కొనసాగారు. వైసిపి నుంచి తీవ్ర వేధింపులకు కూడా గురయ్యారు.

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. చదువుకున్న వ్యక్తి, బలమైన సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో మంత్రి పదవి కేటాయిస్తే విశాఖ జిల్లాలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. రాబిన్ శర్మ టీం, లోకేష్ కూడా పల్లా శ్రీనివాసరావుపై మంచి నమ్మకంతోనే ఉన్నారు. ఎన్నికలకు ముందు గాజువాకలో టిడిపికి చెందిన కొంతమంది గ్రూపు సభ్యులు పల్లాకు టికెట్ ఇవ్వరాదని చెప్పినప్పటికీ లోకేష్ వాటిని లెక్కచేయకుండా పల్లా శ్రీనివాసరావుకు సహకరించాలని చెప్పారు. పల్లా శ్రీనివాసరావు కూడా మంత్రి పదవి కోసం తన వంతు ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ బిజెపికి సంబంధించి విశాఖ జిల్లాలో విష్ణుకుమార్‌రాజుకు మంత్రి పదవి కేటాయిస్తే జిల్లాలో రెండు మంత్రి పదవులు ఇచ్చే అవకాశం ఉండదని ఒక ప్రచారం నడుస్తోంది.

గాజువాకలో జోరుగా ప్రచారం

ఉమ్మడి విశాఖ జిల్లాలో గ్రామీణ ప్రాంతానికి ఒకరు, పట్టణ ప్రాంతానికి ఒకరిని చొప్పున రెండు మంత్రి పదవులు కేటాయించేవారు. ఇప్పుడు విశాఖ జిల్లా ఒక్కటే కాబట్టి రెండు మంత్రి పదవులు ఉండకపోవచ్చని కొంతమంది భావిస్తున్నారు.

పల్లా కంటే సీనియర్ నాయకులు గణబాబు ఉన్నారని, బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉంటుందని కొంతమంది భావిస్తున్నారు. జనసేన తరపున పోటీ చేసిన కొణతాల రామకృష్ణ, గణబాబు ఒకే సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో జనసేన నుంచి కొణతాలకు మంత్రి వస్తే గణబాబు రాకపోవచ్చని ఒక చర్చ నడుస్తోంది. ఎవరిని మంత్రి పదవి వరిస్తుందో మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే...

లో-వోల్టేజీ సమస్యకు పరిష్కారం

'ప్రజాశక్తి' వార్తకు స్పందన



వైర్లు మార్చుతున్న సిబ్బంది

ప్రజాశక్తి- గాజువాక : జివిఎంసి 76 వార్డు పరిధి రామచంద్రనగర్‌లో లో-వోల్టేజీ సమస్యను ఆ శాఖ అధికారులు పరిష్కరించారు. 'లో-వోల్టేజీతో ఇబ్బందులు' శీర్షికన ప్రజాశక్తిలో గత నెల 31వ తేదీన ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. ఎఇ దుర్గాప్రసాద్ ఆధ్వర్యాన సోమవారం పనులు చేపట్టారు. ఫైబర్ వైర్ ఫైవ్ లైన్ వేశారు. ఇకపై లో-వోల్టేజీ సమస్య ఉండదని ఎఇ దుర్గాప్రసాద్ చెప్పారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తంచేస్తూ ప్రజాశక్తికి ధన్యావాదాలు తెలిపారు.



ఎమ్మెల్యే పల్లాకు అభినందనలు తెలుపుతున్న సునీత

పల్లాను కలిసిన ఉక్కు భూసేకరణ అధికారి

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును ఉక్కు భూసేకరణ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిఎస్.సునీత తమ సిబ్బందితో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. ఇటీవలే కాకినాడ ఎస్‌సి కార్పొరేషన్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చానని తెలిపారు. పల్లాను సత్కరించిన వారిలో డిప్యూటీ తహసీల్దార్ ఎ.సంతోష్‌కిరణ్, ఆర్ఐ చింతల మంగరాజు ఉన్నారు.



పైడిమాంబ కాలనీలో పలు సూచనలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

56వ వార్డులో గణబాబు పర్యటన

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 56వ వార్డు పరిధి పైడిమాంబ కాలనీలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు జోన్ 5 అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై అక్కడి ప్రజలనడిగి తెలుసుకున్నారు. సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో 56వ వార్డు కార్పొరేటర్ రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష పదవికి ఆల్ఫా కృష్ణ రాజీనామా

ప్రజాశక్తి-వేపగుంట : విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష పదవికి ఆల్ఫా కృష్ణ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని గుంటూరులో వ్యవసాయం మార్కెట్ శాఖ కమిషనర్‌కు అందజేశారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ, వైసిపి ఓటమి కారణంగా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వీల్‌చైర్ అందజేత

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని రేఖవానిపాలెం గ్రామానికి చెందిన వికలాంగుడు ఎల్లాజీకి స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సతీమణి శారద తన సొంత నిధులతో సమకూర్చిన వీల్ చైర్‌ను సోమవారం అందజేశారు. ఆమెకు వికలాంగునితో పాటు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వి.శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఉక్కు కార్మికులకు వేతనాలు చెల్లించాలని వినతి



సిఎమ్‌డికి వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ ఉక్కు కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని స్టీల్‌ప్లాంట్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరాం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్టీల్ సిఎమ్‌డి అతుల్‌బట్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అయోధ్యరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పటికీ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు ఒకటో తేదీన జీతం రాకపోవడం దారుణమన్నారు. ప్రతినెలా జీతాలతో ఇఎంఐలు కట్టేవారు అధిక శాతం ఉన్నారని, 1వ తేదీన జీతాలు పడకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పిల్లల ఫీజుల నుంచి ఇంటి అద్దెల వరకు అన్ని ఖర్చులూ నెల మొదటి వారంలోనే వస్తాయని యాజమాన్యం గుర్తించి ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని కోరారు. వచ్చే నెల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మికుల జీతాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి.దాస్, యు.రామస్వామి, పివిఎస్‌బి.శ్రీనివాసరాజు, నీలకంఠం, మరిడయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి విజయం ఆనందదాయకం

శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర


ప్రజాశక్తి-పెందుర్తి : రాష్ట్రంలో కూటమి విజయం సాధించడం ఆనందంగా ఉందని, చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ప్రజలు మెచ్చే పాలన చేయాలని శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి పేర్కొన్నారు. విశాఖలోని శ్రీ శారదా పీఠంలో సోమవారం ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి మాట్లాడారు. నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో, దేశంలో నూతన ప్రభుత్వాలు ఏర్పాటు చేసినందుకు రాజశ్యామల అమ్మవారి కృప ఉంటుందన్నారు. శ్రీకాకుళం నుంచి అతి చిన్న వయసులోనే రామ్మోహన్‌నాయుడు కేంద్ర కేబినెట్ మంత్రి పదవి సాధించడం ఆనందంగా ఉందన్నారు. కేంద్రంతో సత్సంబంధాలు కలిగి ఉండి, అనుభవశాలి అయిన చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి ఆశీస్సులు చంద్రబాబు ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అమరావతి రాజధాని ప్రకటన తరువాత ఆ ప్రాంతంలో శారదా పీఠం నిర్మాణానికి స్థలం కొనుగోలు చేసామని, త్వరలోనే మంచి ముహూర్తంలో నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు. ఎన్నో రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు కూడా విశాఖ శ్రీ శారదా పీఠాన్ని దర్శించుకున్నారని, ఉన్నది ఉన్నట్లు మాట్లాడడం మాత్రమే తనకు తెలుసని, ఒకరి తరపున మాట్లాడడం తెలియదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అమ్మవారి ఆశీస్సులు, పీఠం సహాయసహకారాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిత్యం యజ్ఞ యాగాదులు నిర్వహిస్తామని స్వామి తెలిపారు. శారదా పీఠం సామాన్య భక్తుల వల్ల మాత్రమే వృద్ధి చెందిందని చెప్పారు.

బుల్లయ్య కళాశాలలో నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-సీతమ్మధార : పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవసరమైన నైపుణ్యాలు అందించడానికి బుల్లయ్య కళాశాల, ఎల్ అండ్ టి ఎడ్యుకేషన్ శిక్షణ సంస్థతో చేసుకొన్న ఒప్పందం మేరకు సోమవారం కళాశాలలో 2024 -25 బ్యాచ్ ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.దీపక్‌చౌదరి మాట్లాడుతూ, ఎంప్లాయిబిలిటీ స్పెల్లింగ్ ప్రోగ్రాంతో అడ్వాన్స్ డే డేటా స్ట్రక్చర్స్ డేటా ఇంజినీరింగ్ ఉపయోగించి పైథాన్ ఇమిడియట్ సిస్టమ్స్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ సివిల్ కోర్ ఇంజినీరింగ్ అంశాలతో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విద్యాసంస్థ పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులు సొంతం చేసుకోవడం ద్వారా సులువుగా ఉద్యోగ అవకాశాలు పొందడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేలా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ అండ్ టి అధికారులు, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

చెరుకు రైతులకు రాయితీ

ప్రజాశక్తి -పద్మనాభం : భీమసింగి ఫ్యాక్టరీ పరిధిలోని చెరుకు రైతులకు వివిధ రకాల రాయితీలు ఇఐడి ప్యారి ఇండియా లిమిటెడ్, సంకిలి సుగర్ ఫ్యాక్టరీ, శ్రీవిజయరామ గజపతి కో-ఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్ ప్రకటించాయి. ద్వారపు చాలు పద్ధతిలో వేసిన రైతులకు ఎకరానికి రూ.12 వేలు, సాధారణ పద్ధతిలో చెరుకు వేసిన రైతులకు ఎకరానికి రూ.11 వేలు, ప్రస్తుతం తోటల ఖర్చుకు ఎకరానికి రూ.2500 ఇవ్వనున్నట్లు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ఆదిబాబు సోమవారం ప్రకటించారు. ఇంకా మరో ఆరు పద్ధతుల్లో చెరుకు వేసిన రైతులకు స్వల్ప రాయితీలు కూడా ఉంటాయని తెలిపారు. విత్తనాలు రాయతీలు ఉంటాయని పేర్కొన్నారు.



ఎంపిపికి వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎంపిపి

బోరుబావి ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న రెల్లిపేట కాలనీ ప్రజల తాగునీటి కోసం బోరుబావి ఏర్పాటుచేయాలని ఎంపిపి రాంబాబుకు మాజీ ఎంపిపి దంతులూరి గోపాలకృష్ణమూర్తిరాజు సోమవారం వినతిపత్రం అందజేశారు.

విష్ణుకుమార్‌రాజుకు అభినందనలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా విష్ణుకుమార్‌రాజు గెలుపొందడంతో సోమవారం బాలయ్య శాస్త్రి లే-అవుట్‌లోని ఆయన కార్యాలయానికి అభిమానులు, కార్యకర్తలు, వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, జివిఎంసి జోన్- 3, 5 అధికారులు చేరుకొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, తన గెలుపునకు కృషిచేసిన టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తర నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ తదితరులు పాల్గొన్నారు.


యుటిఎఫ్ నేత సుబ్బారావు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-అనకాపల్లి

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా గౌరవ అధ్యక్షులు నెల్లి సుబ్బారావు సేవలు ప్రశంసనీయమని జిల్లా (యలమంచిలి) ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు అన్నారు. నెల్లి సుబ్బారాజు ఉద్యోగ విరమణ సందర్భంగా యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా శాఖ అధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయంలో సోమవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు మాట్లాడుతూ నెల్లి సుబ్బారావు గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ఎనలేని సేవలు అందించారని, ఆయన సేవలు శ్లాఘనీయమని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మీ నెల్లి సుబ్బారావు సేవలను కొనియాడారు. యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చిన్నబ్బాయి మాట్లాడుతూ నెల్లి సుబ్బారావు ఉద్యోగ బాధ్యతలతో పాటు యుటిఎఫ్ సంఘానికి 12 సంవత్సరాలు ఉమ్మడి విశాఖ జిల్లాకు ప్రధాన కార్యదర్శిగా వుంటూ, యుటిఎఫ్ను బలోపేతం చేయడానికి ఎంతో శ్రమించారని తెలిపారు. తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా సంఘాన్ని జిల్లాలో విస్తరించారన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లా ఉప విద్యా శాఖ అధికారి పి.అప్పారావు చేతుల మీదుగా మే నెలలో రిటైర్ అయిన నెల్లి సుబ్బారావు, చౌదరి భాస్కరరావు, గడ్డి నాయుడు, అబ్రహం లింకన్లకు జ్ఞాపికలు, ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శ్రీను, గాయత్రి, కోశాధికారి జోగా రాజేష్, జిల్లా కార్యదర్శులు శేషుబాబు, జిఎస్ ప్రకాష్, పోలిమేర చంద్ర రావు, చైతన్య, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు, జ్ఞాపిక అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు



సుందరపు విజయ్కుమార్కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డిఇఒ

విజయ్కుమార్ను కలిసిన డిఇఒ

ప్రజాశక్తి -అచ్యుతాపురం

ఎలమంచిలి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన సుందరపు విజయ కుమార్ను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయ్కుమార్ విజయం పట్ల ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట ఎంఇఒలు సిఆర్కె దేవరాయలు, ఎం త్రినాధ్ స్వామి, వెంకటేశ్వరరావు, మూర్తి తదితరులున్నారు.



దాడి రత్నాకర్ను సత్కరిస్తున్న టిడిపి కార్యకర్తలు

కూటమి హయాంలో రాష్ట్రం అభివృద్ధి

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్రంలో టిడిపి కూటమి విజయం సాధించడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేయనుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు. అనకాపల్లి జివిఎంసి 83వ వార్డు సీనియర్ నాయకులు సోమవారం రత్నాకర్ను కలిసి కూటమి విజయానికి కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తించాలని కోరుతూ సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందని, ఆర్థిక వ్యవస్థల్ని గాడిలో పెడతారని, మనందరం కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేబాక రామారావు, కర్రి గోపి, పెంటకోట శ్రీనివాసరావు, కాండ్రేగుల ముకుందరావు, రేబాక ఇంద్ర కుమార్, కొణతాల వాసు, కొణతాల గణేష్, కాళ్ళ రవికుమార్, కాళ్ళ రాంప్రసాద్, లక్కోజు శ్రీనివాసరావు, గొంపా మహేష్, గంపల శ్రీను, కోరాడ మల్లేశ్వరరావు, బూడిద నాగేశ్వరరావు, భరణికాన నరసింగరావు, మాదేటి రాము, సరగడం నరసింహామూర్తి, కాండ్రేగుల శంకర్, కొణతాల నూకరాజు, దొడ్డి కనక, కాండ్రేగుల జగ్గారావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని జివిఎంసి మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) వర్కింగ్ ప్రెసిడెంట్ కసిరెడ్డి సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం యూనియన్ అనకాపల్లి జోన్ సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన క్లాప్ మిత్ర ఏజెన్సీపై విచారణ చేయాలని, ఆ ఏజెన్సీ రద్దు చేసి కార్మికులు పర్మినెంట్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జోన్ గౌరవ అధ్యక్షులు కోన లక్ష్మణ మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగుల హెచ్ ఆర్ఎను 20శాతం నుంచి 16శాతానికి తగ్గించడం వంటి ఉద్యోగ వ్యతిరేకత చర్యలను ఖండించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కొత్త ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనకాపల్లి జోన్ పరిధిలో పెండింగ్లో ఉన్న డిఎలు, స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు తెడ్డు వెంకటేశ్వర్లు, మున్సిపల్ యూనియన్ నాయకులు బంగారు రవి కుమార్, చిన్ని, అజయ్, నిమ్మకాయల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జిఆర్కె స్వరగమనం



స్వరగమనం కార్యక్రమంలో పాల్గొన్న గాయని, గాయకులు

ప్రజాశక్తి -అనకాపల్లి

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వచ్చిన సుమారు 40 మంది గాయని గాయకులతో స్థానిక గౌరీ గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన జిఆర్కె స్వర గమనం కార్యక్రమం పట్టణ వాసులను ఆకట్టుకుంది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఏకధాటిగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆహూతులను ఉర్రూతలూగించే అనేక సినీ గేయాలు ఆలపించారు. భవిత స్కూల్ ఆఫ్ డ్యాన్స్ అకాడమీ టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ డాన్సులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జ్ఞాపికలతో పాటు బహుమతులను జిఆర్కె సంస్థ వ్యవస్థాపకులు గేదెల ఈశ్వరరావు, భవిత ప్లే స్కూల్ వ్యవస్థాపకులు పెంటకోట లీలావతి, ముఖ్య అతిథులు జబర్దస్త్ ప్రకాష్, విశాఖ ఈవిఆర్ ఆర్ట్స్ అధినేత ఈవిఆర్, బిబిఆర్ టీవీ ఛానల్ అధినేత రాజు, ప్రముఖ ఆల్బమ్ సింగర్ భాను, ప్రముఖ ఆర్కెస్ట్రా సింగర్ అమ్ము సత్యవతి, దర్శకులు నాని నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయకులు అజయ్, బాలకృష్ణ, గౌరీ, శ్రీనివాస్, రాము, శంకర్, ధరణి, అప్పలరాజు, లక్ష్మీ ప్రియ, శిరీష, గాయత్రి, పద్మావతి, లావణ్య, జగదీశ్వరి, రేవతి, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజుకు వాకర్స్ అసోసియేషన్ సన్మానం

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక హైస్కూల్ వద్ద చోడవరం శాసనసభ్యులుగా నూతనంగా ఎన్నికైన కెయస్ యస్ యస్.రాజుకు అభినందన సభ ఏర్పాటు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కెవియస్. నాయుడు మాట్లాడుతూ నిరాడంబరమైన వ్యక్తిత్వం కలిగిన రాజు చోడవరాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళతారనడంలో సందేహం లేదన్నారు. తమ అసోసియేషన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. సన్మాన గ్రహీత రాజు మాట్లాడుతూ ఇదే మైదానంలో తాను క్రికెట్, హాకీ, వాలీబాల్, లాంగ్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ లాంటి ఎన్నో క్రీడలు ఆడానని, చోడవరం నియోజకవర్గం అభివృద్ధి పట్ల విజన్ కలిగి ఉన్నానని చెప్పారు. చోడవరాన్ని క్రీడా హబ్గా తయారు చేయడానికి అందరూ కలిసి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేద్దామని తెలిపారు. ఎవరికి ఏ అవసరం ఉన్నా 24 గంటలు చోడవరం అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ పి.శకుంతల రావు, సుంకర సత్యనారాయణ, రమేష్, రమణి, వేపాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రాజును కలిసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

బ్రాండిక్స్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : బ్రాండిక్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు సోమవారం స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం బ్రాండిక్స్ ఆవరణలో సోమవారం నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ రక్త సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ సంస్థ భారతీయ భాగస్వామి దొరస్వామి మాట్లాడుతూ ఇప్పటి వరకూ నిర్వహించిన 19 శిబిరాల ద్వారా 290 మందికి పైగా దాతలు రక్తదానం చేశారని తెలిపారు. ఈ శిబిరాల్లో మహిళలు కూడా ముందుకొచ్చి రక్తదానం చేయడం ఆదర్శనీయమన్నారు. రక్తదానం ఆవశ్యకతపై విస్తృత అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, బ్రాండిక్స్ ఇండియా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

రేపు తుమ్మపాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి మండలం తుమ్మపాల సంత బయలు శ్రీపోలిపల్లి అమ్మ వారి దేవాలయంలో ఈనెల 12న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తుమ్మపాల వాకర్స్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎరుబండి సత్యనారాయణ ఆర్టీసీ, మత్తుర్తి మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, తుమ్మపాల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అన్ని రకాల కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా తమ ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు పాసుబుక్, ఫోన్ నెంబర్, రెండు జతల బట్టలు, కంచం, గ్లాసు తప్పనిసరిగా తెచ్చుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 7382913406, 9989247979 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి గొల్లవిల్లి రాజీనామా

ప్రజాశక్తి- కశింకోట : అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు ఆ పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు మార్కెట్ కమిటీ రాష్ట్ర సహాయ కమిషనర్కు లేఖను పంపించారు. రాష్ట్రంలో వైసిపి ఓడిపోవడం, ప్రజా తీర్పును గౌరవించి రాజీనామా చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

దుర్గమాంబ అమ్మవారికి పంచకర్ల పూజలు

ప్రజాశక్తి- సబ్బవరం : మండల కేంద్రం సబ్బవరంలోని దుర్గమాంబ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులుగా నూతనంగా ఎన్నికైన పంచకర్ల రమేష్ బాబు సోమవారం అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నేతలు కోటాన అప్పారావు, బర్ల రమణ, బంతికోళ్ల పద్మ, జెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్ను కలిసిన జిల్లా నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, గాజువాక వైసిపి అభ్యర్థి గుడివాడ అమర్నాధ్, చోడవరం మాజీ ఎమ్మెల్యే, చోడవరం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి కరణం ధర్మ శ్రీ, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఇటీవల జరిగిన ఎన్నికల సరళిపై వారితో చర్చించినట్లు తెలిపారు.



జగన్ను కలిసిన భరత్కుమార్, ధర్మశ్రీ, అమర్నాధ్


పంచకర్ల రమేష్‌బాబును సత్కరించిన వ్యవసాయశాఖ అధికారులు

పంచకర్లను కలిసిన జిల్లా వ్యవసాయశాఖ అధికారులు

ప్రజాశక్తి-సబ్బవరం : పెందుర్తి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన పంచకర్ల రమేష్ బాబును అనకాపల్లి జిల్లా వ్యవసాయశాఖ అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ వ్యవసాయ అధికారి ఎం.రామారావు పంచకర్లకు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంట ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల వ్యవసాయ అధికారి సిహెచ్.చంద్రావతి, సబ్బవరం ఎఈవో ఎ.బాలరాజు, పరవాడ మండల విస్తరణాధికారి సంజీవరావు, ఎంఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ప్రజాశక్తి-అచ్యుతాపురం : తనను నమ్మిన కార్యకర్తలకు అండగా ఉండాలని ఎలమంచిలి మాజీ ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు. మండలంలోని కొండకర్లలో సోమవారం తన గెస్ట్ హౌస్‌లో ఎలమంచిలి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఓటమి చెందడానికి కార్యకర్తల ప్రభావం ఏమీ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా తన ఓటమి సాగిందన్నారు. రాబోవు కాలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి కార్యకర్తలు పోటీ చేసే స్థానాలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. తను బిజెపిలో చేరతానని వస్తున్న వదంతులు అవాస్తవమన్నారు. రాబోయే ఎన్నికలలో తాను పోటీ చేసేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ యు సుకుమార్ వర్మ, రాంబిల్లి, ఎలమంచిలి, అచ్యుతాపురం, మునగపాక మండలాలకు చెందిన మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలి

ప్రజాశక్తి-పరవాడ : ఆత్మ రక్షణకు యువత కరాటే నేర్చుకోవాలని సీనియర్ గ్రాండ్ మాస్టర్ సారిపల్లి నూకరాజు అన్నారు. జాలారిపేట, సమ్మంగిపాలెం, మంగపుయ్యగారిపూరు, కోరంగిపాలెం గ్రామాలకు చెందిన డ్రాగన్ లైన్స్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ఆదివారం పరవాడ మండలం వాడచీపురుపల్లి హైస్కూల్లో ఆల్ కలర్ బెల్ట్ బెస్ట్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బ్రౌన్ బెల్ట్ లో కూం్రపు దినేష్, గ్రీన్ బెల్ట్‌లో రోహిత్, కుసుమ, యశ్వంత్, రాధాకృష్ణ, జ్యోష్న, ఆదిత్య, ఆరెంజ్ బెల్ట్‌లో 15 మంది విద్యార్థులు రాణించారు. వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, కోచ్‌లు ఒలిశెట్టి ప్రసాద్, గొర్లె పుష్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు పశుబీమా సదుపాయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీలో పాలు పోసే రైతుల పాడి పశువులకు బీమా సౌకర్యం కల్పించినట్లు ఆ డెయిరీ మేనేజర్ కె శేషు చెప్పారు. మండలంలోని కొండకర్ల గ్రామంలో బిల్లా జగ్గారావుకు చెందిన ఆవు కొద్ది రోజుల క్రితం అకాలంగా మృతి చెందడంతో బీమా సొమ్ము 50 వేల రూపాయలు సోమవారం శేషు చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు బి శివ, బి జగ్గారావు, పి శ్రీను, ఎన్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గండి బాబ్జీకి వియ్యపు చిన్నా అభినందనలు

ప్రజాశక్తి-పరవాడ : మాజీ ఎమ్మెల్యే, టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీని టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఘనవిజయం సాధించినందుకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

ఘనంగా బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు


మునగపాకలో ఒకరికొకరు కేక్ తినిపించుకుంటున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -యంత్రాంగం

హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. కేకులు కట్‌చేసి పంచిపెట్టారు.

మునగపాక : సినీ నటుడు, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు స్థానిక టిడిపి నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పిఎసిఎస్ ఆవరణలో కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు దాడి ముసలి నాయుడు మాట్లాడుతూ బాలకృష్ణ సినీ నటుడిగా చిత్ర పరిశ్రమలో ఎంతో పేరు సాధించుకున్నారని, రాజకీయ రంగంలో కూడా ప్రజా మన్ననలను పొందుతూ తిరుగులేని నాయకుడిగా ఎదగడం ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మొల్లేటి సత్యనారాయణ, దాడి శివ, ఉప్పేల్ నాయుడు, వెలగా మురళి, బొద్దేడ రామనాయుడు, పెంటకోట ఆదినారాయణ నాయుడు, ఆడారి అబ్బాయి నాయుడు, పెంటకోట శ్రీరామ్మూర్తి, బి శెట్టి నాగేష్, బీలా లక్ష్మణరావు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూక రాజు మాట్లాడుతూ, సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో అందరూ మెచ్చేలా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సిహెచ్.రమణ, కాసరపు నాగరాజు, ఎం.సంజీవ్‌కుమార్, వియ్యపు పోతురాజు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజుతదితరులు పాల్గొన్నారు.

గాజువాక : గాజువాకలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమక్షంలో బాలకృష్ణ అభిమానులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాడ వాసు, వల్ల శ్రీనివాసరావు, సతీష్ పాల్గొన్నారు.

ఆరిలోవ : 10వ వార్డు టిడిపి నాయకులు మద్దిల రాజశేఖర్ ఆధ్వర్యాన ఆదర్శనగర్‌లోని పార్టీ కార్యాలయంలో బాలకృష్ణ జన్మదిన కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


గాజువాకలో కేక్ కట్ చేస్తున్న పల్లా శ్రీనివాసరావు

బెల్లం బై ప్రొడక్ట్స్, యంత్రాల ప్రాచుర్యం జరగాలి



జాతీయ సదస్సులో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి -అనకాపల్లి

బెల్లం తయారీలో వివిధ బై ప్రొడక్ట్స్, యంత్రాల ప్రాచుర్యం జరగాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికె జగన్నాధరావు సూచించారు. ఈ మేరకు ఈ నెల 7, 8 తేదీల్లో లక్నో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సుగర్ కేన్ టెక్నాలజీ, లూధియానా అఖిలభారత సమన్వయ పథకం, పంటకోత అనంతర సాంకేతిక పరిజ్ఞాన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బెల్లం పరిశ్రమ అభివృద్ధికి భవిష్య కార్యాచరణ అంశంపై శాస్త్రవేత్తలు, బెల్లం పరిశ్రమల వారికి జరిగిన జాతీయ సదస్సుకు అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ నుంచి ఏడిఆర్ డాక్టర్ జగన్నాధరావుతో పాటు ఇంజనీరింగ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి శ్రీదేవి హాజరయ్యారు. ప్రాసెసింగ్ ఇంజనీర్ ఎడిజి డాక్టర్ నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు రూపొందించిన బెల్లాన్ని చిన్నచిన్న ముక్కలుగా చేసే టెక్నాలజీ, చెరకు రసాన్ని పొడి రూపంలో చేసే విధానం, నాలుగు రోలర్ల అడ్డ క్రషర్లు రైతుల్లో ప్రాచుర్యం పొందాలన్నారు. మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్ రైతులకు బెల్లం పొడి తయారీ యంత్రంపై అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్తులో సోలార్ పవర్‌తో నడిచే బెల్లం క్రషర్లు, బెల్లం తయారీలో ఎక్కువ ఉష్ణ శక్తిని ఇచ్చే గేసి ఫైయర్ పొయ్యి, చెరకు పిప్పిని తీయడం, క్రషింగ్ చేసే పరికరం, చెరకు రసంలో తెట్టును తీసే పరికరాలపై పరిశోధనలు చేపట్టినట్లు తెలిపారు. అయోధ్యలో చెరకు పిప్పితో వివిధ రకాల ఆకారాల బయో డిగ్రే డబుల్ ప్లేట్స్, కప్పులు తయారు చేసే పరిశ్రమను సందర్శించినట్లు తెలిపారు. రోజుకు సుమారు 20 మెట్రిక్ టన్నుల చెరకు పిప్పితో ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా పర్యావరణ కాలుష్యంలో నివారించు వివిధ ప్యాకింగ్ మెటీరియల్ ఈ పరిశ్రమలో తయారవుతుందని డాక్టర్ జగన్నాధరావు వివరించారు.



కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న స్థానిక నాయకులు, వైద్యులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- పరవాడ

మండల కేంద్రం పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద సోమవారం అనిత ఐ క్లినిక్ డాక్టర్ గోపి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జనసేన పార్టీ పరవాడ మండల ఇన్చార్జి పంచకర్ల ప్రసాద్, మాజీ జడ్పిటిసి పైల జగన్నాధరావు ప్రారంభించారు. డాక్టర్ గోపి, డాక్టర్ జాక్సన్ సుమారు 250 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 50 మందిని శంకర్ ఆపరేషన్ కొరకు శంకర ఫౌండేషన్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ కాసులు, జిల్లా కార్యదర్శి బుగిడి గోవింద్, పరవాడ గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పైలా రామచంద్రరావు, పెద్ద చెరువు ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, డిఎంఎల్ నాయుడు, బొద్దపు అయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

నాగ జగదీష్‌కు ఘన సత్కారం


నాగజగదీష్‌ను సత్కరిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు


ప్రజాశక్తి- అనకాపల్లి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జిల్లా మాజీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావును తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు మాట్లాడుతూ నాగజగదీష్ 5 సంవత్సరాలుగా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి వైసిపి అరాచకాలు, దోపిడీలు అవినీతి అక్రమాలపై పోరాటాలు చేసి, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, సీఎం రమేష్ విజయానికి, జిల్లాలో కూటమి గెలుపునకు ఆయన విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సన్మాన గ్రహీత నాగ జగదీష్ మాట్లాడుతూ తానొక సాధారణ కార్యకర్తగా టిడిపిలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగినట్లు చెప్పారు. తన సేవలను గుర్తించిన రాష్ట్ర అధిష్టానం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షులుగా, శాసనమండలి సభ్యునిగా అవకాశం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, మళ్ల శివన్నారాయణ, మళ్ల గణేష్, బొద్దేడ మురళి, జంపా మల్లికార్జునరావు, కాంద్రేగుల సత్యనారాయణ, విల్లూరి రమణబాబు, పిల్లా తారకేశ్వరరావు, కర్రి గోపి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రామ్మోహన్‌నాయుడుకు చిటిమిరెడ్డి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-దేవరపల్లి

కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్‌నాయుడుకు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో రామ్మోహన్ నాయుడును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఏపి ముఖ్యమంత్రిగా ప్రమాణం శ్రీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.


రామ్మోహన్‌నాయుడును కలిసిన చిటిమిరెడ్డి సూర్యనారాయణ

కింకర్తవ్యం..!



కోటవురట్ల పిఎసిఎస్ భవనం

- ప్రభుత్వ ఆదేశాలతో రద్దు కానున్న పిఎసిఎస్‌ల త్రిసభ్య కమిటీ పదవులు
- ఎన్నికల్లో జాప్యంతో కొన్నాళ్లుగా నామినేటెడ్ పద్ధతిలో నియామకాలు
- తర్వాత ఏంటని సర్వత్రా ఆసక్తి
- ఎన్నికల వరకు ఏం చేస్తారని చర్చ

ప్రజాశక్తి-కోటవురట్ల : (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల త్రిసభ్య కమిటీ సభ్యులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేయడంతో అందుకు సంబంధించి ఉత్తర్వులు సహకార సంఘానికి అందాయి. దీంతో వైసిపి ప్రభుత్వ హయాంలో నామినేటెడ్ పదవులుగా కొనసాగిన పిఎసిఎస్‌ల త్రిసభ్య కమిటీలకు పదవీకాలం ముగిసినట్లే, దీంతో వైసిపి ఓటమితోనే కొందరు స్వచ్ఛందంగా రాజీనామాలు చేయగా, మిగిలిన వారు రాజీనామా చేయకుంటే ఉద్వాసన అనివార్యమౌతుంది.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఐదేళ్ల పదవీ కాలం ఎపుడో ముగిసిపోయింది. వెంటనే ఎన్నికల నిర్వహించని పరిస్థితుల్లో త్రిసభ్య కమిటీలను నియమించిన గత ప్రభుత్వం, ప్రతిఆరునెలలకు రెన్యువల్ చేయడమో, కొత్తవారికి అవకాశం కల్పించడం ద్వారా ఇన్నాళ్లు కాలం వెల్లదీస్తూ వచ్చింది. అయితే సార్వత్రిక ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడంతో, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ నామినేటెడ్‌గా నియామకం జరిగిన పాతకమిటీలను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీనికి అనుగుణంగా సోమవారం కమిటీ సభ్యులు రాజీనామా చేయాల్సి ఉంది.

అయితే స్థానిక సొసైటీ కార్యదర్శి రామకృష్ణ సోమవారం ఇచ్చిన సమాచారం మేరకు త్రిసభ్య కమిటీ సభ్యులు రాజీనామా చేయలేదని తెలిపారు. అంతేకాదు త్రిసభ్య కమిటీ సభ్యుల పేర్లు వెల్లడించేందుకు సైతం సంఘ కార్యదర్శి వెనకాడుతున్నారు. అయితే వారు రాజీనామా చేయకున్నా, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులతో వారి పదవులు కోల్పోయినట్లేనని అభిప్రాయం వ్యక్తమౌతోంది. అయితే నామినేటెడ్‌గా నియమించిన పాత కమిటీలను రద్దు చేసిన కొత్త ప్రభుత్వం, మళ్లీ ఇదే పద్ధతిలో కొత్త కమిటీలను నియమిస్తుందా? లేక ఎన్నికలకు వెళతుందాయనేది ఇపుడు చర్చనీయాంశంగా మారింది. ఎన్నికలు జరగాలంటే, ఆ ప్రక్రియకు కొన్నాళ్ల సమయం తీసుకునే అవకాశం ఉంది. ఈలోగా పాతకమిటీలను రద్దు చేయడంతో, పిఎసిఎస్‌ల నిర్వహణ బాధ్యత ఎవరు చూస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీంతో వీటి నిర్వహణకు అధికారులకు అప్పగించడమా, లేకుంటే మళ్లీ నామినేటెడ్ పద్ధతిలో వేరేవారిని నియమిస్తారో ఎదురుచూడాలి.

కొన్నాళ్లుగా, సొసైటీ కమిటీలకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ పథకాలు సక్రమంగా అందక రైతు సంఘాలు నిర్వీర్యం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, సకాలంలో ఎన్నికలు జరగకపోవడంతో సంఘ నాయకులు ఆడింది ఆటగా పాడింది పాటగా ఇన్నాళ్ళ సాగిపోయిందనే విమర్శలూ ఉన్నాయి. కొత్త ప్రభుత్వంలోనైనా సొసైటీలకు ఎన్నికలను నిర్వహిస్తే, సభ్యరైతుల ఎన్నికతో సొసైటీ పగ్గాలు చేపట్టే కొత్తకమిటీలతో సహకార సంఘాలు బలోపేతం అవుతాయని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

చోద్యంలో తాటాకిల్లు దగ్ధం

రూ.3 లక్షల ఆస్తి నష్టం



దగ్ధమైన తాటాకిల్లు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని చోద్యం జంక్షన్‌లో సోమవారం తెల్లవారుజామున బొత్స రాంబాబుకు చెందిన తాటాకిల్లు అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో సీట్లు తయారు చేసే సామగ్రి, పంపిణీకి సిద్ధంగా ఉన్న స్వీట్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. మంటలను అదుపు చేయలేకపోవడంతో బాధితులు తీవ్రంగా నష్టపోయారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారుగా రూ. మూడు లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై మండల రెవెన్యూ అధికారులకు బాధితులు ఫిర్యాదు చేశారు.

విద్యుత్ స్తంభం నుంచి పడి వ్యక్తికి గాయాలు



చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలో చోద్యం జంక్షన్‌లో సోమవారం ఉదయం కరెంట్ స్తంభంపై నుంచి కిందకు పడి సిహెచ్.రమణ అనే వ్యక్తి గాయాలయ్యాడు. జంక్షన్లో సోమవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంబంధించిన విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీనిని పునరుద్ధించడానికి లింగంపేట పంచాయతీ శివారు రామచంద్రపురం గ్రామానికి చెందిన సిహెచ్.రమణ కరెంట్ స్తంభాన్ని ఎక్కి విద్యుత్ వైర్లను సరిచేసే సమయంలో స్తంభానికి పైభాగం నుండి వెళుతున్న 11కెవి విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుత్‌షాక్ గురై స్తంభం నుంచి కింద పడిపోయాడు. వెంటనే స్థానికులంతా ప్రాథమిక చికిత్స చేసి గొలుగొండ పిహెచ్‌సికి తరలించారు. గాయాలపాలైన రమణ అపస్మారస్థితికి వెళ్లడంతో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం విశాఖ కెజిహెచ్‌కు రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆయనకు వైజాగ్‌లో వైద్య సేవలు అందుతున్నాయి.

సమాచార హక్కు చట్టం నూతన కమిటీ



ఎన్నికైన నూతన కమిటీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం మండల ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక, సహ చట్టం 2005 కొత్త కమిటీ ఎన్నికజరిగింది. మండల అధ్యక్షులుగా రిటైర్డు ఎంఇఒ ఎ.రమణయ్య ఉపాధ్యక్షులుగా వి.గౌరినాయుడు, కోశాధికారిగా సిహెచ్.కన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఎ.వల్లి, కార్యదర్శిగా కె.రాజు, కార్యవర్గ సభ్యులుగా షేక్ షహింసలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు అంశాలను చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.కన్నబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, ఎండి అన్వర్, కె.త్రినాథరావు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ వీక్షణకు

పలుచోట్ల ఎల్ఇడి స్క్రీన్‌ల ఏర్పాటు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా విశాఖపట్నం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రమాణ స్వీకారోత్సవం ప్రత్యక్ష ప్రసారం ప్రజలు వీక్షించేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం తరఫున ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు, అన్ని రకాల కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమిలి నియోజకవర్గం ప్రజలు వీక్షించేందుకు అనువుగా పి.ఎం.పాలెం ఆరో వార్డులోని సీతారామస్వామి దేవాలయం దగ్గరగల జివిఎంసి కమ్యూనిటీ హాల్‌లో స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తూర్పు నియోజకవర్గ ప్రజలు వీక్షించేందుకు వీలుగా సిరిపురంలోని వి.ఎం.ఆర్.డి.ఎ చిల్డ్రన్స్ ఎరీనా రెండో అంతస్తులోనూ, దక్షిణ నియోజకవర్గ ప్రజలు వీక్షించేందుకుగాను డాబాగార్డెన్స్ 31వ వార్డు పరిధిలోని డ్వాక్రా బజార్‌లోని జివిఎంసి బిల్డింగ్‌లోనూ, ఉత్తర నియోజకవర్గం ప్రజలు వీక్షించేందుకు వీలుగా 44వ వార్డు పరిధిలోని అక్కయ్యపాలెం షాదీఖానా హాలులోనూ, పశ్చిమ నియోజకవర్గం ప్రజలు వీక్షించేందుకు అనువుగా కంచరపాలెం 57వ వార్డు పరిధిలోగల కాగిత కల్యాణ మండపంలోనూ, పెందుర్తి నియోజకవర్గం ప్రజలు వీక్షించేందుకు వీలుగా వేపగుంట కమ్యూనిటీ హాలులోనూ, గాజువాక నియోజకవర్గం ప్రజలు వీక్షించేందుకు వీలుగా 72వ వార్డు చైతన్యనగర్‌లో స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

వైసిపిని వీడే ప్రసక్తే లేదు!

పార్టీ మార్పు వదంతులపై పాడేరు ఎమ్మెల్యే క్లారిటీ

ప్రజాశక్తి-పాడేరు: రాజకీయంగా ఎన్నో అవకాశాలు ఇచ్చిన జగన్‌మోహన్ రెడ్డిని, వైసిపిని వీడే ప్రసక్తేలేదని, ఊపిరి ఉన్నంత వరకు జగన్‌తోనే ఉంటాననిపాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారం అవాస్తవమని ఖండించారు. సోమవారం పాడేరులోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2019 ఎన్నికల ముందు పాడేరు నియోజకవర్గ సమన్వయకర్తగా, ఆ తర్వాత వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా, ఎస్‌టి కమిషన్ సభ్యుడిగా, ఇపుడుఎమ్మెల్యేగా ఎన్నోఅవకాశాలు కల్పించిన వైసిపిని వీడితే పుట్టగతులుండవని స్పష్టం చేశారు. 2029లో వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తుందనిఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి ఎస్‌టి సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కూడా సురేష్, కిల్లు కోటిబాబునాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిదిరి మంగ్లన్న దొర, పాడేరు మండల అధ్యక్షుడు రాంబాబు,సర్పంచులు వంతాల రాంబాబు, వనుగు బసవన్న దొర, మాజీ సర్పంచులు శరభ సూర్యనారాయణ, పాంగి సత్తిబాబు, పాడేరు పట్టణ అధ్యక్షుడు దన్నేటి పలాసి రాంబాబు ఉన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను

ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

- కూర్మన్నపాలెం కూడలిలో 1215వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - ఉక్కునగరం :దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం, రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వాలు పాటుపడాలని, ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, రామారావు, ఎన్.రామచంద్రరావు, శ్రీనివాసరావు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1215వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ సింటర్ ప్లాంట్ కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఈ నెల 12న చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రానున్న ప్రధాని మోడీ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకుంటున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, ఆర్థిక ప్రయోజనాలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విశాఖకు రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి వంటి అంశాలపైనా స్పందించాలని కోరారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రి వర్గంలో చోటు సంపాదించుకున్న ముగ్గురూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పనిచేయాలన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు ఆయా రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంటే ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు అలా వ్యవహరించనందువల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. గతంలో నరేంద్ర మోడీ తిరుపతి వెంకన్న సాక్షిగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని తెలిపారు. ఆయన్ని నాడు తప్పు పట్టిన వారే నేడు ఆకాశానికి ఎత్తుతున్నారని చెప్పారు. ఈ విపరీత చర్యల వల్ల తెలుగు ప్రజలకు నష్టమన్నారు. బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత లాభాల్లో ఉన్న విశాఖ ఉక్కును నష్టాలవైపు ఎలా నడిపిందో వివరించారు. దీక్షల్లో నాయకులు గుమ్మడి నరేంద్ర, దాసరి శ్రీనివాస్ నాయుడు, జగదీష్, సత్యనారాయణ, కామేశ్వరరావు, రామానాయుడు పాల్గొన్నారు.

శివపార్వతుల విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు



విగ్రహాల ఏర్పాటుకు చెరువులో వేస్తున్న మట్టిదిబ్బ

ప్రజాశక్తి-రోలుగుంట : మాజీ ఎంపిపి గండి సింహాద్రి ఆధ్వర్యంలో మండలంలోని కుసర్లపూడి కైసర్లవాని చెరువు గర్భంలో శివపార్వతుల విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా గండి సింహాద్రి మాట్లాడుతూ తమ గ్రామానికి ఆనుకొని ఉన్న కైసర్లవాని చెరువులో 50 అడుగుల భారీ శివపార్వతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని సంకల్పించామని, ఈ మేరకు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. విగ్రహాలు ఏర్పాటుకు చెరువులో దిబ్బగా జెసిబితో మట్టి తీస్తున్నామన్నారు.

సౌత్‌జోన్ నేషనల్ ఉషూ పోటీలకు నర్సీపట్నం క్రీడాకారులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : కర్నాటక రాష్ట్రంలో విద్యగిరి, బాగల్‌కోట్‌లో ఈ నెల 11 నుండి 14వరకు జరగనున్న సౌత్‌జోన్ ఉమెన్ నేషనల్ ఉషూ ఛాంపియన్ షిప్ పోటీలకు నర్సీపట్నానికి చెందిన వేపాడ ప్రియాంక సీనియర్ 70 కేజీల విభాగంలో, సబ్ జూనియర్ 45 కేజీల విభాగంలో స్థానిక ఎస్‌సి హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న దవ్వాల మహేశ్వరి పాల్గొననున్నారు. ఈ నేషనల్ టోర్నమెంట్‌కు అయ్యే ఖర్చు జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్, నర్సీపట్నం అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు అల్లాడ సురేష్, నింజాస్ అకాడమీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ వెలగా జగన్నాథ్ స్పాన్సర్ చేసి వీరిని పోటీలకు పంపారు.


ప్రియాంక, మహేశ్వరి

అనారోగ్యంతో జెడ్‌పిటిసి రమణమ్మ మృతి


జెడ్‌పిటిసి తలారి రమణమ్మ(ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- కొత్తకోట : రావికమతం మండలం జెడ్‌పిటిసి సభ్యురాలు తలారి రమణమ్మ సోమవారం సాయంత్రం మృతి చెందారు. కొంతకాలంగా కేన్సర్ వ్యాధితో బాధపడుతూ, విశాఖలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆరోగ్యం విషమించడంతో ఆసుపత్రిలోనే మృత్యువాత పడ్డారు. కొత్తకోట గ్రామానికి చెందిన తలారి రమణమ్మ ఇదే గ్రామానికి చెందిన శీలం రాజారావు, సోమన్న దొర రాజకీయ కుటుంబానికి వారసురాలిగా, వార్డు మెంబర్‌గా రాజకీయ ప్రవేశం చేశారు. స్థానిక శివ కేశవ ఆలయం చైర్‌పర్సన్‌గా విధులు నిర్వహించిన ఈమె భర్త తలారి ఆదిమూర్తి ప్రోత్సాహంతో గతంలో కాంగ్రెస్ పార్టీలోనూ ప్రస్తుతం వైసిపిలోనూ మహిళా నాయకురాలిగా చోడవరం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందారు. తాజాగా జరిగిన జెడ్‌పిటిసి ఎన్నికల్లో వైసిపి తరపున పోటీచేసి రావికమతం స్థానంలో గెలుపొందారు. అంతేకాకుండా ఉమ్మడి విశాఖ జిల్లా సాంఘిక సంక్షేమశాఖ చైర్‌పర్సన్‌గా కూడా విధులు నిర్వహించారు. చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి ముఖ్య అనుచరురాలిగా గుర్తింపు పొందారు. రమణమ్మ మృతితో మండల వ్యాప్తంగా వైసిపి నాయకులు కార్యకర్తల్లో తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం ఉదయం కొత్తకోటలో ఆమెకు అంత్యక్రియలు నిర్వహిస్తామని రమణమ్మ కుటుంబ సభ్యులు తెలిపారు.

తూము మూసివేతపై రైతుల ఆందోళన

ప్రజాశక్తి-గొలుగొండ : గొలుగొండం మండలం కేడిపేట బోయవానిచెరువు నుంచి సాగు పొలాలకు నీరు విడుదల అయ్యే తూమును మట్టితో పూర్తిగా మూసివేశారు. దీనిపై చెరువు కింద ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ పంటకు సిద్ధమౌతున్న రైతులకు ఈ తూము ద్వారా అందే సాగునీరు ఒక్కటే ఆధారమని, ఇటువంటి పరిస్థితుల్లో దీన్ని మట్టితో కప్పెయడం వల్ల సాగునీరుఅందక పంటలను నష్టపోయే పరిస్థితి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.


మట్టితో మూసేసిన తూము

యథేచ్ఛగా గ్రావెల్ అక్రమ రవాణా!

- కనుమరుగైపోతున్న ఎండపల్లి కొండలు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- రోడ్లు ఛిద్రంపై స్థానికుల ఆందోళన


రేయింబవళ్లు గ్రావెల్‌ను తవ్వి, తరలించడంతో కరిగిపోయిన ఎండపల్లి కొండ

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో ఎండపల్లి గ్రామం నుంచి గ్రావెల్ అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందిన నెలరోజులుగా బాహాటంగా కొండలను పిండిచేసి, గ్రావెల్‌ను బాహాటంగానే తరలించుకుపోతున్నా, సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎండపల్లి కొండ నుంచి గడిచిన నెల రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా ఇష్టారీతిగా గ్రావెల్‌ను తవ్వేస్తూ అక్రమంగా రవాణా చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఎండపల్లి కొండ నుంచి కోటవురట్లలోని పలు గ్రామాలతోపాటు పక్కనున్న నర్సీపట్నం, మాకవరపాలెం మండలాలకు కూడా గ్రావెల్‌ను అక్రమ రవాణా చేస్తున్నా, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. జెసిబి సహాయంతో కొండలను మాయం చేసేలా గ్రావెల్‌ను తవ్వేసి, ట్రాక్టర్ల ద్వారా తరలించకపోతున్నారు,. ఒక్కొక్క ట్రాక్టరుకు రూ. 800 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది, పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరగడంతో సమీపంలోని గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రావెల్‌తో కూడిన ట్రాక్టర్లు రోడ్లపై ఇష్టారాజ్యంగా రవాణా చేస్తుండడంతో రహదారులన్నీ ధ్వంసమైపోతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాక ట్రాక్టర్లతో గ్రావెల్ రవాణాతో దుమ్ము, ధూళి రేగి ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రావెల్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.


గ్రావెల్ వాహనాల రాకపోకలతో గ్రామంలో ఛిద్రమైన రోడ్డు

పంచకర్లను కలిసిన జనసేన నాయకులు


పంచకర్లను అభినందిస్తున్న జనసేన నేతలు

ప్రజాశక్తి - మాడుగుల: పెందుర్తి ఎమ్మెల్యే, విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా జనసేన అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబును మాడుగుల జనసేన నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పెందుర్తిలో మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును కలిసిన జనసేన నేతలు, ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యేగా కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి రమేష్‌బాబు విజయం పట్ల మాడుగుల నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కె.కోటపాడు మండల జనసేన ప్రధాన కార్యదర్శి కుంచా అంజిబాబు, మాడుగుల మండల జనసేన ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు కార్యదర్శి తలారి రమేష్ ఉన్నారు.

ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని కృష్ణదేవి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీహరి తెలిపారు. ఈ ఏడాది పదోతరగతి ఉత్తీర్ణతులైన విద్యార్థులు తమ కళాశాలలో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కళాశాలలో బైపిసి, ఎంపిసి, హెచ్ఇసి, సిఇసి గ్రూపుల్లో ప్రవేశానికి అవకాశం ఉందన్నారు.

విద్యాబోధనకు అవసరమైన వసతి, ఇతర పూర్తి సౌకర్యాలతో పాటు అన్ని సబ్జెక్టులకు పూర్తి అధ్యాపకులు ఉన్నందున నాణ్యతాప్రమాణాలతో కూడిన విద్యాబోధన సాగుతుందని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసానిచ్చారు. ప్రభుత్వ కాలేజీలో చదివితే, ప్రభుత్వపరంగా అన్ని ప్రయోజనాలకు అర్హులౌతారన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పడకేసిన జల్‌జీవన్ మిషన్ పథకం

- నిధులు మంజూరు చేసినా జరగని నిర్మాణ పనులు
- బిల్లులు చెల్లించలేదని చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు
- అమలుకు నోచుకోని ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు

ప్రజాశక్తి-రోలుగుంట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్య నిధులతో నిర్మిస్తున్న జలజీవన్ మిషన్ పథకం పనులు అధికారుల నిర్లక్ష్యం వల్ల పడకేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి కుళాయిలను ఏర్పాటు చేసి సురక్షిత తాగునీరు పంపిణీ చేయాలనే సదుద్దేశ్యంతో వీటిని ఏర్పాటు చేయ సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వం వాటాగా 80శాతం నిధులను, రాష్ట్ర ప్రభుత్వం 20శాతం వాటా నిధులను సమకూరుస్తూ, రోలుగుంట మండలంలోని 24 పంచాయతీ గ్రామాలకు మొదటి విడతలో రూ.11 కోట్లను, రెండవ విడత రూ.15 కోట్ల మంజూరు చేశారు. ఆయా నిధులతో కొన్ని గ్రామాలకు కుళాయిలు ఏర్పాటు చేశారు. వాటర్ ట్యాంకులు మాత్రం ఒక్కటే నిర్మాణం పూర్తి కాలేదు. వి.శరభవరం, కొవ్వూరు, బిబి.పట్నం, కసిరెడ్డిపాలెం, జానకిరాంపురం గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం పూర్తిగా కాలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లు బిల్లులు రాలేదని చేతులెత్తేస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అయినా మంజూరైన ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి, ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. తాగునీటికి ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టించుకోని తీరుపై నిరసిస్తున్నారు.


అసంపూర్తిగా ఉన్న జానకిరాంపురం వాటర్ ట్యాంక్